Total No. of Printed Pages : 8

# TELUGU (First Language)

## తెలుగు (ప్రథమభాష)

**S.S.C. Public Examinations**

## మాదిరి ప్రశ్నపత్రము - 2024

## (Model Question Paper - 2024)

**సమయం : 3 గం॥ 15 ని॥లు** **గరిష్ఠ మార్కులు : 100**

**<u>సూచనలు :</u>**
1. ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్నపత్రం చదువుకోవడానికి 15ని॥లు, జవాబులు రాయడానికి 3 గం॥ల సమయం ఉంటుంది.
3. ప్రశ్నలన్నింటికి సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

## విభాగము - I

### I. అవగాహన - ప్రతిస్పందన : (32 మా)

**1. ఈ క్రింది పరిచిత పద్యాలలో ఒకదానిని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము.**

**8 మా**

యవన పుణ్యాంగనామణి వగుదుగాక
హైందవులపూజ తల్లియట్లందరాదె?
నీదురూపము నాయందు లేద యైనఁ
గనని తల్లివిగా నిన్ను గారవింతు

**ప్రశ్నలు :**

అ) పై పద్యంలోని మాటలు ఎవరు ఎవరితో అన్నారు ?

ఆ) శివాజీ యవన కాంతను ఏమని ప్రార్థిస్తున్నాడు ?

ఇ) శివాజీ యవనకాంతను ఎలా గౌరవిస్తున్నాడు ?

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

(లేదా)

వఱదైన చేనుదున్నకు

కరవైనను బంధుజనులకడకేగకుమీ

పరులకు మర్మముసెప్పకు

పిఱికికి దళవాయితనముఁ బెట్టకు సుమతీ !

**ప్రశ్నలు :**

ఉ) ఎప్పుడు పొలాన్ని దున్నరాదు ?

ఊ) ఏ సమయంలో బంధువుల వద్దకు వెళ్ళకూడదు ?

ఋ) రహస్యాలను ఎవరికి చెప్పకూడదు ?

ౠ)సుమతీ శతకం ఎవరు రాశారు ?

**2. కింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబిమ్ము. 8 మా**

అర్థములు నిత్యములు గావు. యౌవనము ఝరీవేగ తుల్యము. జీవనము బుద్బుదప్రాయము. కాబట్టి బుద్ధి మంతుడు సత్వరము ధర్మము సమాచరింపవలెను. అట్లు సమాచరింపనివాడు పశ్చాత్తాపముఁ బొంది శోకాగ్ని సంతప్తుడగును. నీవతిసంచయము చేసితివి. దాని దోషమిది. కాబట్టి అతి సంచయేచ్ఛ తగదు. ఒరులకిచ్చి భుజించినదే తన సొత్తు. పరులకీక తాను గుడువక కూడబెట్టిన ద్రవ్యము చచ్చిన తఱి వెంట రాబోదు.

**ప్రశ్నలు :**

అ) అర్థములు ఎటువంటివి ?

ఆ) జీవనము ఎటువంటిది ?

ఇ) బుద్ధిమంతుడేమి చెయ్యాలి ?

ఈ) ఏదేని ఒక అర్థవంతమైన ప్రశ్నను తయారుచేయండి.

**3. రామాయణం నుండి ఇచ్చిన కింది సంఘటనలు ఏయే కాండలకు చెందినవో రాయండి. 8 మా**

అ) ప్రాణత్యాగానికి సిద్ధపడ్డ సీతకు శుభశకునాలు తోచాయి.

ఆ) రామకథ వాల్మీకి మనసులో నాటుకు పోయింది.

ఇ) దండకారణ్యంలో మునుల ఆశ్రమాలను సందర్శిస్తూ పోతున్నారు సీతారామలక్ష్మణులు.

ఈ) ఒకనాటి అర్ధరాత్రి మాయావి కిష్కింధకు వచ్చి వాలిని యుద్ధానికి ఆహ్వానించాడు.

**4. క్రింది వార్తను చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు రాయండి. 8 మా**

ప్రభాతవార్త (పుంగనూరు) : (25-06-2023)

పుంగనూరు సమీపంలోని "సదుం" ప్రాంతానికి చెందిన "ఇర్ల నారాయణ" అనే రైతు సాధించిన అద్భుత విజయాన్ని అధికారులు, ప్రజలు, అందరూ అభినందిస్తున్నారు. గత ఐదేళ్ళుగా తన ఎనిమిదెకరాల పొలంలో పత్తి, వరి, చెఱకు సాగు చేస్తూ దిగుబడి, ఆదాయం సరిగాలేక అప్పుల పాలైన నారాయణ ప్రత్యామ్నాయ పంటల కోసం కొత్తగా ఆలోచించాడు. మార్కెట్‌లో ఎప్పుడూ ధర నిలకడగా ఉంటూ ఎక్కువ దిగుబడినిస్తున్న పి.కె.ఎం-2 మునగ సాగుపై దృష్టి సారించాడు. తక్కువ నీటి వినియోగంతో ఎకరాకు 40 వేల రూపాయల ఖర్చుతో సాగు చేసిన మునగ ఆరు నెలల్లో దిగుబడి నిచ్చింది. ఎకరాకు 50 నుండి 60 క్వింటాళ్ల దిగుబడి రావడంతో, ఖర్చులు పోగా ఎకరాకు రెండు లక్షల వంతున ఎనిమిదెకరాలకు 16 లక్షల రూపాయల ఆదాయం సాధించి నారాయణ అప్పుల బారి నుండి విముక్తుడయ్యాడు. ఒక సాధారణ రైతు సాధించిన ఈ విజయం రైతాంగానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

**ప్రశ్నలు :**

అ) ఈ వార్తలో పేర్కొన్న రైతు ఎవరు ?

ఆ) రైతు ఏ పంటలు సాగుచేసి నష్టపోయాడు ? ఎందుచేత ?

ఇ) "మునగ" ద్వారా రైతు సాధించిన ఆదాయమెంత ?

ఈ) పేరా ఆధారంగా ఒక ప్రశ్న తయారుచేయండి.

## విభాగము - II

**వ్యక్తీకరణ - సృజనాత్మకత : (36 మా)**

**క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాల్లో సమాధానాలు రాయండి. 3 × 4 = 12 మా**

5. "మాణిక్యవీణ" పాఠ్యభాగకవి 'విద్వాన్ విశ్వం' గురించి రాయండి.

6. "గోరంత దీపాలు" పాఠ్యభాగ నేపథ్యం రాయండి.

7. "హనుమంతుడు" పాత్ర స్వభావం రాయండి.

**క్రింది ప్రశ్నలకు 8 నుండి 10 వాక్యాలలో సమాధానాలు రాయండి. 3 × 8 = 24 మా**

8. "శివాజీ వ్యక్తిత్వాన్ని" విశ్లేషించి రాయండి.

**(లేదా)**

హనుమంతుడు "సముద్ర లంఘనం" ఎలా చేశాడో రాయండి.

9. "సీతారామకళ్యాణం" గురించి రాయండి. **(లేదా)**

సేతువు నిర్మాణం గురించి రాయండి.

10. స్త్రీలపై దాడులను, వివక్షతను ఖండిస్తూ "కరపత్రం" రూపొందించండి.

**(లేదా)**

కోపం వలన కలిగే అనర్థాలను వివరిస్తూ మిత్రునికి లేఖ రాయండి.

## <u>విభాగము - III</u>

**III. భాషాంశాలు (పదజాలం - వ్యాకరణాంశాలు)** **(32 మా)**

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **9 × 2 = 18 మా**

11. నీ కరుణాకటాక్ష వీక్షణములకై నిరీక్షించుచున్నాము.

**(పై వాక్యంలోని అలంకారాన్ని గుర్తించి రాయండి.)** **2 మా**

12. మునివర ! నీవు శిష్యగణముంగొని చయ్యన రమ్ము విశ్వనా

**(గురులఘువులు గుర్తించి గణవిభజన చేసి, పద్యం పేరు రాయండి.)** **2 మా**

13. అ) అపరిశుభ్రత వలన <u>రుగ్మతలు</u> వస్తాయి.

**(గీత గీసిన పదానికి అర్థం రాయండి.)**

ఆ) రచయితకు <u>కపోతము</u>లను పెంచుకోవడమంటే చాలా ఇష్టం.

**(గీతగీసిన పదానికి సరియైన అర్థాన్ని గుర్తించండి.)** **2 మా**

అ) ఏనుగు ఆ) పిల్లి ఇ) పావురం ఈ) కుక్క

14. అ) శిరీష <u>కుసుమం</u> మెత్తగా ఉంటుంది.

**(గీతగీసిన పదానికి పర్యాయపదాలు రాయండి.)**

ఆ) <u>తమం</u> అంతటా అలముకుంది.

**(గీతగీసిన పదానికి సరియైన పర్యాయపదాలు గుర్తించండి.)** **2 మా**

అ) మబ్బు, మేఘం ఆ) చీకటి, అంధకారం ( )

ఇ) రంగు, వర్ణం ఈ) భయం, భీతి

15. అ) <u>జాతర</u>కు ఇసుక వేస్తే రాలనంతగా జనం వచ్చారు.

**(గీతగీసిన పదానికి సరియైన ప్రకృతి పదం రాయండి.)**

ఆ) <u>విజ్ఞానం</u> కొత్త పుంతలు తొక్కుతోంది.

**(గీతగీసిన పదానికి వికృతి పదం గుర్తించండి.)** **2 మా**

అ) విన్నపం ఆ) వినతి ( )

ఇ) వినయం ఈ) విన్నాణము

16. అ) <u>వీడు</u> ఏ <u>వీడు</u> వాడో కదా !

**(గీతగీసిన పదానికి నానార్థాలు రాయండి.)**

ఆ) సీతా<u>ఫలం</u> తినటం వలన ఎన్నో <u>ఫలము</u>లు ఉన్నాయి. ( )

**(గీతగీసిన పదానికి సరైన నానార్థాలు గుర్తించండి.)** **2 మా**

అ) పండు, ప్రయోజనం ఆ) పండు, నష్టం

ఇ) కాయ, పిందె ఈ) పూత, పిందె

17\. అ) పార్వతి శివుని అర్ధాంగి.

**(గీతగీసిన పదానికి వ్యుత్పత్త్యర్థం రాయండి.)**

ఆ) హిరణ్యకుడు ఒక మూషికం.

**(గీతగీసిన పదానికి సరైన వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి.)** } **2 మా**

అ) అన్నాదులను దొంగిలించేది (ఎలుక) ఆ) పాలను దొంగతనంగా తాగేది (పిల్లి)

ఇ) బట్టలను కొట్టివేసేది (చిమట) ఈ) పురుగులను తినేది (బల్లి) ( )

18\. గురువుల ఆదేశాలను సుగ్రీవాజ్ఞగా భావించాలి.

**(వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి విడిగా రాయండి.)** **2 మా**

19\. "కాలధర్మం చెందడం" ఈ జాతీయాన్ని ఏ అర్థంలో/ సందర్భంలో ఉపయోగిస్తారో రాయండి.

**కింది ప్రశ్నలకు సూచించిన విధంగా జవాబులు రాయండి.** **14 × 1 = 14 మా**

20\. పల్లెటూరు ప్రకృతి అందాలకు నిలయం. **1 మా**

**(గీత గీసిన పదాన్ని విడదీసి రాయండి.)**

21\. భక్త + ఆలు **(సంధి పదాలను కలిపి రాయండి)** **1 మా**

22\. జీవనోపాధికై పల్లె ప్రజలు పట్టణాలకు వలస వెళ్తున్నారు. **1 మా**

**(గీతగీసిన పదం ఏ సంధికి చెందినదో గుర్తించండి.)**

అ) సవర్ణదీర్ఘ సంధి ఆ) గుణసంధి

ఇ) విసర్గసంధి ఈ) వృద్ధి సంధి

23\. మానవ చరిత్ర ఎన్నో పరిణామాలకు నిలయం. **1 మా**

**(గీతగీసిన పదానికి విగ్రహవాక్యం రాయండి.)**

24\. చిత్రగ్రీవం పెంపకంలో రెండు దృశ్యాలు అతి మనోహరమైనవి. ( )

**(గీతగీసిన పదం ఏ సమాసమో గుర్తించండి.)** **1 మా**

అ) ద్వంద్వ సమాసం

ఆ) అవ్యయీభావ సమాసం

ఇ) ద్విగు సమాసం

ఈ) బహువ్రీహి సమాసం

25. ఏ నే పాపాత్ముని ముఖంబునీక్షించితినో ? ( )

**(ఈ వాక్యానికి సరియైన ఆధునిక వచనాన్ని గుర్తించండి.)** **1 మా**

అ) ఏను ఏ పాపాత్ముడి ముఖం ఈక్షించానో ?

ఆ) నేను ఏ పాపాత్ముడి ముఖం వీక్షించెదనో ?

ఇ) నేను ఏ పాపాత్ముని ముఖంబును ఈక్షించెదనో ?

ఈ)నేను ఏ పాపాత్ముడి మొహాన్ని చూశానో ?

26. పార్వతీదేవి వ్యాసుణ్ణి మందలించింది.

**(ఈ వాక్యానికి వ్యతిరేకార్థక వాక్యం రాయండి.)** **1 మా**

27. కింది క్రియాపదాలలో వ్యతిరేకార్థక క్రియను గుర్తించండి. ( ) **1 మా**

అ) చూసి ఆ) చూస్తే ఇ) చూడక ఈ) చూస్తూ

28. వర్షాలు కురిసినా పంటలు పండలేదు.

**(ఇది ఏ రకమైన సంశ్లిష్టవాక్యమో రాయండి.)** **1 మా**

29. వృద్ధుడు విద్యాలయాన్ని నెలకొల్పాడు. ( )

**(సరియైన కర్మణి వాక్యాన్ని గుర్తించండి.)** **1 మా**

అ) విద్యాలయంచే వృద్ధుడు నెలకొల్పాడు.

ఆ) విద్యాలయం వృద్ధునిచే నెలకొల్పబడింది.

ఇ) విద్యాలయంచే వృద్ధుడిని నెలకొల్పారు.

ఈ)వృద్ధుడు విద్యాలయంలో నెలకొల్పబడ్డాడు

30. మీరు ఎక్కడికి వెళ్తున్నారు ?

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)** **1 మా**

31. ఆహా ! ఈ బొమ్మ ఎంత బాగుందో ! ( )

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.)** **1 మా**

అ) ఆశీరర్థకం ఆ) నిశ్చయార్థకం

ఇ) నిషేధార్థకం ఈ)ఆశ్చర్యార్థకం

32. మీరు మాతో రావద్దు.

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో రాయండి.)** **1 మా**

33. నేను తప్పక వస్తాను. (  )

**(ఇది ఏ రకమైన సామాన్య వాక్యమో గుర్తించండి.)** **1 మా**

అ) ఆశ్చర్యార్థకం  ఆ) నిషేధార్థకం

ఇ) నిశ్చయార్థకం  ఈ) అనుమత్యర్థకం

**S.S.C. Examinations - First Language (Telugu)**

# BLUE PRINT FOR MODEL PAPER - 2023 - 2024

**SUBJECT : TELUGU (First Language)** **Max. Marks : 100** **Time : 3 Hrs. 15 Mins**

## I. విద్యా ప్రమాణాలు - భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 32 | 32% |
| 2. | వ్యక్తీకరణ - సృజనాత్మకత | 36 | 36% |
| 3. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

## II. పాఠ్యభారత్వ పట్టిక / విషయరూప భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | పాఠ్యాంశాలు / విషయం | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | పద్యం | 20 | 20% |
| 2. | గద్యం (పరిచిత, అపరిచిత గద్యాలతో కలిపి) | 20 | 20% |
| 3. | ఉపవాచకం | 20 | 20% |
| 4. | పద్యం / గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | 08 | 8% |
| 5. | భాషాంశాలు | 32 | 32% |
| | **మొత్తం** | **100** | **100%** |

## III. ప్రశ్నానురూప భారత్వ పట్టిక

| క్రమ సంఖ్య | ప్రశ్న స్వరూపం | ప్రశ్నల సంఖ్య | మార్కులు | మొత్తం మార్కులు | శాతం |
|---|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 07 | 08 | 56 | 56% |
| 2. | లఘు ప్రశ్నలు | 03 | 04 | 12 | 12% |
| 3. | అతిలఘు ప్రశ్నలు | 09 | 02 | 18 | 18% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 14 | 01 | 14 | 14% |
| | **మొత్తం** | **33** | | **100** | **100%** |

## IV. 10వ తరగతి - ప్రథమభాష - తెలుగు బ్లూప్రింట్ (పరీక్ష పథకం) 2023-2024

| క్రమ సంఖ్య | పాఠ్యాంశాలు | అవగాహన-ప్రతిస్పందన 32 మార్కులు | | | వ్యక్తీకరణ-సృజనాత్మకత 36 మార్కులు | | | భాషాంశాలు 32 మార్కులు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | లఘు | అతిలఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతిలఘు | లక్ష్యాత్మకం |
| 1. | పద్యం | $(8)^1$ | | | $(8)^1$ | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 2. | గద్యం | $(8)^2$ | | | | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 3. | ఉపవాచకం | $(8)^1$ | | | $(8)^1$ | $(4)^1$ | | | | | $(8)^2$ | $(4)^1$ | | |
| 4. | పద్యం/గద్యం నుండి సృజనాత్మక ప్రశ్న | | | | $(8)^1$ | | | | | | $(8)^1$ | | | |
| 5. | భాషాంశాలు | | | | | | | | $(2)^9$ | $(1)^{14}$ | | | $(2)^9$ | $(1)^{14}$ |
| | | 32 | | | 24 | 12 | | | 18 | 14 | 56 | 12 | 18 | 14 |

<u>గమనిక</u> : బ్రాకెట్ లోపలి అంకె మార్కులను, బయటి సంఖ్య ప్రశ్నలను సూచిస్తాయి.

## V. ప్రశ్నానురూప విశ్లేషణ పట్టిక (తెలుగు ప్రథమభాష)

| క్రమ సంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| I. | అవగాహన - ప్రతిస్పందన | 1. | పరిచిత పద్యం - ప్రశ్నలు | 8 మా॥ | వ్యాసరూపం | పద్య పాఠాలలో చిన్న పద్యాలు (ఆట వెలది, తేటగీతి) |
| | | 2. | పరిచిత గద్యం - ప్రశ్నలు | 8 మా॥ | వ్యాసరూపం | గద్యపాఠాలలోని ముఖ్యమైన పేరాలు. |
| | | 3. | ఉపవాచకం - సంఘటన క్రమం | 8 మా॥ | వ్యాసరూపం | ఇచ్చిన సంఘటనలు ఏ కాండకు చెందినవో గుర్తించి ఆ కాండల పేర్లు రాయడం. |
| | | 4. | అపరిచితగద్యం | 8 మా॥ | వ్యాసరూపం | ఏదేని అపరిచిత గద్యం/వ్యవహార రూపం **ఉదా :** పేరా, లేఖ, ప్రకటన, పోస్టర్, కరపత్రం వంటి వాటిని ఇచ్చి ప్రశ్నలడుగుట, జవాబులు వ్రాయుట, ప్రశ్నలు తయారు చేయుట |
| **గమనిక :** ప్రతిపదార్థాలు, పద్యపూరణం - భావం వంటి వాటిని మార్పు చేయడమైనది. సంఘటనక్రమం అన్ని కాండల నుండి ఇవ్వవచ్చును. *4 వాక్యాలు మాత్రమే ఇవ్వాలి.* | | | | | | |
| II. | వ్యక్తీకరణ-సృజనాత్మకత | 5. | కవిపరిచయం | 4 మా॥ | లఘురూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 6. | నేపథ్యం / ప్రక్రియ | 4 మా॥ | లఘురూపం | గద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 7. | పాత్రస్వభావం | 4 మా॥ | లఘురూపం | ఉపవాచకం నుండి మాత్రమే ఇవ్వాలి |
| | | 8. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | పద్యభాగం నుండి మాత్రమే ఇవ్వాలి |

| క్రమ సంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 9. | విషయాత్మకం (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | ఉపవాచకంలోని ఏ కాండల నుండి అయినా ఇవ్వవచ్చును. రెండు ప్రశ్నలూ ఒకే కాండ నుండి ఇవ్వరాదు. |
| | | 10. | సృజనాత్మక ప్రశ్న (అంతర్గత ఎంపిక ఉంది) | 8 మా॥ | వ్యాసరూపం | గద్యం నుండి ఒకటి, పద్యభాగం నుండి ఒకటి ఇవ్వాలి. రెండు ప్రశ్నలు ఒకే భాగం నుండి ఇవ్వరాదు. లేఖ, కరపత్రం, సంభాషణ, ఇంటర్వ్యూ, ప్రకటన మొ॥వి. |
| **III.** | భాషాంశాలు | 11. | అలంకారం గుర్తించడం | 2 మా॥ | అతిలఘు రూపం | 11 పాఠ్యాంశాలలోని ముఖ్యమైన అలంకారాల్లో ఇవ్వాలి. అలంకారం ఏదో గుర్తించి పేరు రాసిన చాలును. |
| | ఛందస్సు | 12. | పద్య పాదానికి గురులఘువులు గుర్తించి, గణ విభజన చేసి, (పద్యం) పేరు రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | ఉత్పలమాల, చంపకమాల, మత్తేభం, శార్దూల పద్యాలు, పాఠ్యపుస్తకంలోని చుక్కగుర్తు గల పద్యాల నుండి ఇవ్వాలి. |
| | | 13 (అ) | అర్థం రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 13 (ఆ) | అర్థం గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |

| క్రమ సంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 14 (అ) | పర్యాయపదాలు రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 14 (ఆ) | పర్యాయపదాలు గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 15 (అ) | ప్రకృతి రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 15 (ఆ) | వికృతి గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 16 (అ) | నానార్థాలు రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 16 (ఆ) | నానార్థాలు గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 17 (అ) | వ్యుత్పత్త్యర్థం రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 17 (ఆ) | వ్యుత్పత్త్యర్థం గుర్తించడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠంలోనివి, పదవిజ్ఞానంలోనివి మాత్రమే ఇవ్వాలి. |
| | | 18 | వాక్యంలోని జాతీయాన్ని గుర్తించి రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశం లోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి. |
| | | 19 | జాతీయానికి అర్థం/సందర్భం రాయడం. | 2 మా॥ | అతిలఘు రూపం | పాఠ్యాంశం లోనివి, ఉపవాచకంలోనివి ఇవ్వాలి. |
| | | 20 | సంధిపదాన్ని విడదీయడం గుర్తించి రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి ఇవ్వాలి. |
| | | 21 | సంధి పదాలను కలిపి రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 22 | పదం ఏ సంధికి చెందినదో గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |

| క్రమ సంఖ్య | విద్యా ప్రమాణాలు | ప్రశ్న సంఖ్య | ప్రశ్నల రూపం | మార్కులు | ప్రశ్నల స్వభావం | |
|---|---|---|---|---|---|---|
| | | 23 | సమాసపదానికి విగ్రహవాక్యం రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 24 | సమాసం పేరు గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠంలోనివి, పాఠ్యాంశం చివర ఉండేవి మాత్రమే ఇవ్వాలి. |
| | | 25 | ఆధునికవచనరూపం గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | మాతృభావన, ధన్యుడు, సముద్రలంఘనం, భిక్ష పాఠాల నుండి ఇవ్వాలి. |
| | | 26 | వ్యతిరేకార్థక వాక్యం రాయడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. |
| | | 27 | వ్యతిరేక క్రియను గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. |
| | | 28 | సామాన్య వాక్యాలను సంశ్లిష్ట, సంయుక్త వాక్యాలుగా గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | ఏ పాఠం నుండి అయినా ఇవ్వవచ్చును. సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 29 | కర్తరి వాక్యానికి కర్మణి వాక్యం గుర్తించడం. | 1 మా॥ | లక్ష్యాత్మకం | పాఠాల నుండి ఇవ్వవచ్చును. లేదా సొంతంగా కూడా ఇవ్వవచ్చును. |
| | | 30,31<br>32,33 | సామాన్య వాక్యాలలో రకాలను గుర్తించడం, రాయడం. | 1 మా॥<br>1 మా॥<br>1 మా॥<br>1 మా॥ | లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం<br>లక్ష్యాత్మకం | పాఠ్యాంశాల వెనుక నున్న వాటిని ఇవ్వవచ్చును. వాటి ఆధారంగా సొంతంగాను ఇవ్వవచ్చును. |